# సాహిత్య విమర్శ

## కవి - కావ్యం - నిర్వచనాలు - కావ్య ప్రయోజనం

1. కవి శబ్దం మొదట ఎక్కడ ఉపయోగించారు?

జ. వేదాల్లో

2. కవి శబ్దం మొదట దేనిపరంగా వాడినట్లు కనిపిస్తుంది?

జ. పరమాత్మ

3. 'కవిర్మనీషీపరిభూఃస్వయంభూః'అనేది?

జ. వేదమంత్రం

4. కవి శబ్దం బ్రహ్మకు పర్యాయ పదంగా ఎక్కడ కనిపిస్తుంది?

జ. వేదమంత్రాల్లో

5. 'కవిర్మనీషీపరిభూఃస్వయంభూః'అనేది ఎందులో కనిపిస్తుంది?

జ. ఈశావాస్యోపనిషత్తు

6. కవి శబ్దాన్ని మొదట ఎవరికి వాడారు?

జ. ఋషులకు

7. 'నానృషిః కురుతే కావ్యం' అనేది?

జ. లోకోక్తి

8. 'కవయఃక్రాంతదర్శనః' అనేది?

జ. లోకోక్తి

9. 'కవియన ద్రష్ట మాత్రమే కాదు. కవికి అవశ్యకర్తవ్యం 'వర్ణన''అని అభిప్రాయపడినవాడు?

జ. భట్టతేతుడు

10. 'ప్రజ్ఞానవనవోన్మేషశాలినీ ప్రతిభామతా, తదనుప్రాణనాజ్జీవేద్వర్ణనానిపుణఃకవిః' అని చెప్పింది?

జ. భామహుడు అనే అలంకారికుడు

11. 'అపారమైన కావ్య ప్రపంచానికి కవే బ్రహ్మ' అని భావించిన అలంకారికుడు?

జ. ఆనంద వర్ధనుడు

12. 'అపారే కావ్య సంసారే కవిరేవప్రజాప్రతిః' అని చెప్పిన అలంకారికుడు?

జ. ఆనందవర్ధనుడు

13. ఎవరి మాటలకు ఏక వాక్యత కల్పిస్తే 'ప్రతిభావంతుడైన కవి కావ్య ప్రపంచాన్ని సృజించే బ్రహ్మ' అని తెలుస్తుంది?

జ. భామహుడు, ఆనందవర్ధనుడు

14. 'కవనీయం కావ్యం' అని చెప్పిన అలంకారికుడు?

జ. అభినవగుప్తుడు

15. 'కవయతీతికవిః తస్యకర్మ కావ్యం' అని చెప్పింది?

జ. విద్యాధరుడు

16. 'విద్యాధరుడి' రచన ?

జ. ఏకావళి

17. 'రసభావములను విమర్శించేవాడు కవి. వాని కర్మ కావ్యం' అన్న అలంకారికుడు?

జ. భట్ట గోపాలుడు

18. 'లోకోత్తరవర్ణనా నిపుణ కవికర్మకావ్యం' అని నిర్వచించిన అలంకారికుడు?

జ. మమ్మటుడు

19. 'మమ్మటుడు' రచించిన అలంకారశాస్త్ర గ్రంధం?

జ. కావ్యప్రకాశం

20. సప్తవిధకవుల గురించి ప్రస్తావన ఏ రచనలో ఉంది?

జ. అప్పకవీయం

21. అప్పకవీయంలో పేర్కొన్న సప్తవిధ కవుల్లో మొదటివాడు?

జ. వివేకి

22. సప్తవిధ కవుల్లో 'గుణవర్ణ శబ్దార్థ గుణదోషనికరంబు పరికించి' కావ్యం కూర్చేవాడు?

జ. వివేకి

23. బహుతరాను ప్రాసపదబంధ నియమం వదలక కావ్య రచన చేసే కవి?

జ. వాచకుడు

24. సప్తవిధ కవుల్లో 'మృదుమధురోక్తులువెదకి' కావ్యం రచించేవాడు?

జ. రౌచికుడు

25. సప్తవిధ కవుల్లో 'మితశబ్దాలతో అతివిపులార్థం ఇమిడించి' రచన చేసేవాడు?

జ. ఆర్థికుడు

26. సప్తవిధ కవుల్లో 'అలంకారములు కూర్చి' రచన చేసేవాడు?

జ. భూషణార్థి

27. సప్తవిధకవుల్లో 'సరళపద విరళార్థ విస్ఫురణముగ రసమును జూపుచు' కావ్య రచన చేసేవాడు?

జ. మార్ధవ కవి

28. సప్తవిధ కవుల్లో 'నన్నయ' ఏ రకమైన కవి?

జ. రౌచికుడు

29. సప్తవిధ కవుల్లో 'తిక్కన' ఏ విభాగానికి చెందిన వాడు?

జ. ఆర్థికుడు

30. సప్తవిధ కవుల్లో 'ఎఱ్ఱన' ఏ రకమైన కవి?

జ. మార్ధవ కవి

31. కవితో కావ్యం రాయించే శక్తిని ఏమంటారు?

జ. కారయిత్రి

32. 'ఇతివృత్తంతు కావ్యస్య శరీరం పరికీర్తిమ్' అన్న అలంకారికుడు?

జ. భరతుడు

33. భారతీయ అలంకారికుల్లో ప్రథముడు?

జ. భరతముని

34. సాహిత్య శాస్త్రంలో ప్రప్రథమ గ్రంథం?

జ. నాట్యశాస్త్రం

35. నాట్యశాస్త్రమనే గ్రంథాన్ని రచించిన అలంకారికుడు?

జ. భరతముని

36. 'శబ్దార్థౌ సహితౌకావ్యం' అని నిర్వచనాన్ని ఇచ్చిన అలంకారికుడు?

జ. భామహుడు

37. కావ్యానికి శబ్దార్థములు శరీరమని, అలంకారములు ప్రధామని చెప్పింది?

జ. భామహుడు

38. 'కావ్యాలంకారం' అనే అలంకారశాస్త్ర రచయిత ?

జ. భామహుడు, రుద్రటుడు

39. స్వభావోక్తిని అలంకారంగా అంగీకరించక, అలంకారము లెల్ల వక్రోక్తులే అని చెప్పింది?

జ. భామహుడు

40. 'శరీరం తావదిష్టార్థ వ్యవచ్ఛిన్నాపదావళీ కావ్యమ్' అని నిర్వచించింది?

జ. దండి

41. కావ్యదర్శనమ్ ఎవరి రచన?

జ. దండి

42. దండి ఏ శతాబ్దానికి చెందిన వాడు?

జ. క్రీ.శ 6వ శతాబ్దానికి

43. 'రీతిరాత్మాకావ్యస్య' అని నిర్వచించింది?

జ. వామనుడు

44. వామనుడు ఏ కాలానికి చెందినవాడు?

జ. 9వ శతాబ్దం

45. 'కావ్యాలంకార సంగ్రహం' అనే అలంకారశాస్త్ర గ్రంధ రచయిత?

జ. వామనుడు

46. 'కావ్యశరీరానికి ఆత్మ ధ్వని' అని నిర్వచించింది?

జ. ఆనందవర్ధనుడు

47. ధ్వని ప్రాధాన్యవాది అయిన అలంకారికుడు ఎవరు?

జ. ఆనందవర్ధనుడు

SAKSHI

48. 'ఆనందవర్ధనుడు' రచించిన అలంకారశాస్త్ర గ్రంథం?

జ. ధ్వన్యాలోకం

49. 'ధ్వన్యాలోకం'నకు లోచనం అనే వ్యాఖ్యానం రాసింది?

జ. అభినవగుప్తుడు

50. రసేనైవ సర్వం జీవతికావ్యం: నహిరస శూన్యం కావ్యం కించిదస్తి' అని నిర్వచించింది?

జ. అభినవగుప్తుడు

51. 'కావ్యమునకాత్మ రసాదిరూపము అనుటలో విప్రతిపత్తి లేదు' అని చెప్పింది?

జ. మహిమభట్టు

52. ధ్వన్యాలోకమునకు ఖండనముగా 'మహీమభట్టు' రచించిన గ్రంథం?

జ. వ్యక్తి వివేకం

53. ధ్వని సిద్ధాంతాన్ని వ్యతిరేకించి 'వక్రోక్తియేకావ్యమునకు జీవితం' అని ప్రతిపాదించింది?

జ. కుంతకుడు

54. 'వక్రోక్తిః కావ్య జీవితమ్' అని నిర్వచించింది?

జ. కుంతకుడు

55. 'వక్రోక్తి జీవితం' అనే అలంకారశాస్త్ర గ్రంథ రచయిత?

జ. కుంతకుడు

56. 'రసవంతమగు కావ్యమునకు జీవితభూత మౌచిత్యమే' అన్నది?

జ. క్షేమేంద్రుడు

57. 'ఔచితీ విచార చర్చ' అనే గ్రంథ రచయిత?

జ. క్షేమేంద్రుడు

58. 'రాజశేఖరుడు' రచించిన అలంకారశాస్త్ర గ్రంథం?

జ. కావ్య మీమాంస

59. 'తదదోషౌ సగుణావనలంకృతీపునఃక్వాపీ' అని నిర్వచించింది?

జ. మమ్మటుడు

60. 'గుణాలంకారయుక్తౌ శబ్దార్థౌ కావ్యం' అని నిర్వచించింది?

జ. వామనుడు

61. 'కావ్యకౌతుకం' అనే అలంకారశాస్త్ర రచయిత?

జ. భట్టతౌతుడు

62. 'దశరూప కర్త' ?

జ. ధనుంజయుడు

63. 'వాక్యం రసాత్మకం కావ్యం' అని నిర్వచించింది?

జ. విశ్వనాథుడు

64. 'రమణీయార్థ ప్రతిపాదిక శబ్దఃకావ్యం' అని నిర్వచించింది?

జ. జగన్నాథ పండితరాయలు

65. జగన్నాథ పండితరాయలు రచించిన అలంకారశాస్త్ర గ్రంథం?

జ. రస గంగాధరం

66. సాహిత్య దర్పణమనే అలంకారశాస్త్ర గ్రంథ రచయిత?

జ. విశ్వనాథుడు

67. 'నిర్దోషం గుణాలంకార రసవద్వాక్యం కావ్యమే' అని నిర్వచించింది?

జ. భోజరాజు

68. 'సరస్వతీ కంఠాభరణం' కావ్య రచయిత?

జ. భోజరాజు

69. 'భక్తి రసాత్మక సింధువు' అనే అలంకారశాస్త్ర రచయిత?

జ. రూపగోస్వామి

70. 'గుణాలంకారరీతి రసోపేతః సాధు శబ్దార్థ సందర్భః కావ్యమ్' అని అన్నది?

జ. వాగ్భటుడు

71. 'రుయ్యకుడు' రచించిన అలంకారశాస్త్ర గ్రంథం ?

జ. అలంకార సర్వస్వం

72. 'కావ్యాను శాసనం' అనే అలంకారశాస్త్ర గ్రంథాన్ని రచించింది?

జ. వాగ్భటుడు, హేమచంద్రుడు

73. 'నిర్దోషం గుణాలంకార రీతి వృత్తి మద్వాక్యం కావ్యమ్' అని నిర్వచించింది?

జ. పీయూష వర్షుడు

74. 'అప్పయ్య దీక్షితులు' రచించిన అలంకారశాస్త్ర గ్రంథం?

జ. కువలయానందము

75. 'రసాదులుగల వాక్యమే కావ్యం' అని చెప్పింది?

జ. శౌద్దోదని

76. 'హృదయ దర్పణం' అనే అలంకారశాస్త్ర రచయిత?

జ. భట్టనాయకుడు

77. 'రసాలంకార యుక్తం సుఖ విశేషసాధనంవా కావ్యమ్' అని నిర్వచించింది?

జ. కేశవ మిత్రుడు

78. 'కేశవమిత్రుడు' రచించిన అలంకారశాస్త్ర గ్రంథం?

జ. అలంకార శేఖరం

79. 'దోషములు లేని గుణాలంకార సంపదతో కూడిన శబ్దార్థములు కావ్యం' అన్నది?

జ. హేమచంద్రుడు

80. 'రసమంజరి' అనే అలంకారశాస్త్ర గ్రంథాన్ని రచించింది?

జ. భానుదత్తుడు

81. 'A thing of beauty is a joy for ever' అన్న ఆంగ్ల కవి?

జ. కీట్స్

82. 'The poetry is the Rhythemic creation of beauty' అని నిర్వచించిన పాశ్చాత్య అలంకారికుడు?

జ. పి.బి. షెల్లీ

83. 'poetry is the spontaneous overflow of powerful feelings' అన్న పాశ్చాత్య అలంకారికుడు

జ. వర్డ్స్‌వర్త్

84. 'the words in their best order is poetry' అన్నది?

జ. ఎస్.టి.కాల్‌రిడ్జ్

85. 'poetry we will call musical thought' అన్నది?

జ. కార్లైల్

86. 'కావ్యం యశేషే అర్థకృతే వ్యవహార విదేశివేతరక్షతయే, సద్యఃపర నిర్వృతయే కాంతాసమ్మిత తయోపదేశయుజే' అని కావ్యప్రయోజనాలను పేర్కొన్నది?

జ. మమ్మటుడు

87. 'మమ్మటుడు' కావ్య ప్రయోజనం దేని కోసం అని చెప్పాడు?

జ. యశస్సు, ధన, అశుభ నివారణం

88. 'కావ్యప్రకాశం'ను కావ్యప్రయోజనాలను పేర్కొన్న అలంకారికుడు?

జ. మమ్మటుడు

89. కావ్యము 'తత్ క్షణము జీవన్ముక్తి ప్రదాయకమైన ఆనంద తన్మయత్వము కొరకు' అని చెప్పింది?

జ. మమ్మటుడు

90. కావ్యము 'కాంతాసమ్మితమైన కర్తవ్య ప్రబోధ కొరకు' అని చెప్పింది?

జ. మమ్మటుడు

91. 'యశః ప్రలోభం మహాత్ముల్లోనుండు అంతిమదౌర్బల్యము' అని చెప్పింది?

జ. మిల్టన్

92. ఆనందవర్ధనుడు కావ్యప్రయోజనంగా దేనిని పేర్కొన్నాడు?

జ. ఉపదేశం

93. సమస్త సృష్టిని పాలించేవి ఏవని పెద్దలు చెప్పారు?

జ. దేరేషణ, ధనేషణ, పుత్రేషణ

94. 'జయంతి తే సుకృతినో రస సిద్ధాఃకవీశ్వరాః, నాస్తితేషాంయశః కేయే జరామరణజం భయమే' అని కవిని ప్రశంసించింది?

జ. భర్తృహరి

95. వేదపురాణ కావ్యాలు వరుసగా?

జ. ప్రభుమిత్ర కాంతా సమ్మితాలు

96. ప్రభువు వలె 'ధర్మము నాచరింపుము; సత్యము వచింపుము' అని చెప్పింది?

జ. వేదాలు

97. 'మిత్రునివలె ఉదాహరణములతో, ఉపాఖ్యానములతో కథలు చెప్పి ప్రబోధాన్ని కలిగించేవి ?

జ. పురాణాలు

98. 'మనోహరియైన ప్రేయసివలె హృదయంగమముగా కర్తవ్యమునకు ఉన్ముఖత' కలిగించేవి ?

జ. కావ్యాలు

99. కాంతా సమ్మితమైన ఉపదేశము కావ్యలక్షణమని చెప్పిన తెలుగు కవి?

జ. భట్టుమూర్తి

100. 'వేదంబుల్నృపశాసనబంబులు; సుహృద్ విజ్ఞాపనంబుల పురాణాది గ్రంథము; లంగనాజన విలాసాలాపలీలా సమప్రాదుర్భావములౌర కావ్యములు' అన్నది?

జ. భట్టుమూర్తి

101. 'ధర్మార్థ కామమోక్షాలనే నాలుగు పురుషార్థాల వివేకం కావ్యం వల్ల కలుగుతుంది. అయితే ఆనందం ఒక్కటే కావ్యం యొక్క పరమ ప్రయోజనం' అని చెప్పింది?

జ. భామహుడు, అభినవ గుప్తుడు

102. 'రసాస్వాదనం కలిగిన వెంటనే ఆ రసం తప్ప మిగిలిన ప్రపంచాన్నంతా మరచిపోయే పార్వశ్యమే ఆనందం. అదే కావ్యప్రయోజనం' అని చెప్పింది?

జ. మమ్మటుడు

103. కావ్యానికి ప్రధాన ప్రయోజనాలు ఏవని అందరూ అంగీకరించారు?

జ. ఆనందం, ఉపదేశం

104. తమ గ్రంథాలను జగద్ధితంబుగా రచించామని చెప్పుకున్న కవులు?

జ. నన్నయ, పోతన

105. భారతమును 'ఆంధ్రావళి మోదముంబడయ రచించుచుంటిని' అని చెప్పిన కవి?

జ. తిక్కన

106. 'సహృదయ హృదయాహ్లాది శబ్దార్థమయత్వమేవ కావ్య లక్షణం' అని చెప్పిన అలంకారికుడెవరు?

జ. ఆనందవర్ధనుడు

107. ఆనందం, కీర్తి, ఉపదేశం కావ్యప్రయోజనాలని అని చెప్పింది?

జ. హేమచంద్రుడు

108. 'సాహితీ వ్రతుడు కానివాడు వ్యాసుడు కానిమ్ము, గౌతముడు కానిమ్ము, పతంజలి కానిమ్ము, వానికి నా శిరస్సు తిరస్కారముగాని, పురస్కారముగాని చూపక ఉదాసీనతనే ప్రకటిస్తుంది' అని చెప్పిన కవి?

జ. జగన్నాథ పండితరాయలు

109. వస్తువును బట్టి కావ్యములు ఎలా విభజించొచ్చు?

జ. ప్రఖ్యాతం, ఉత్పాద్యం, మిశ్రమం

110. ప్రసిద్ధమైన వస్తువుగల కావ్యం?

జ. ప్రఖ్యాతం

111. స్వరూపాన్ని బట్టి కావ్య రకాలు?

జ. పద్య, గద్య, చంపూ కావ్యాలు

SAKSHI